

శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 06
సంచిక : 01

## నేపథ్యం:లోపాలు సరిదిద్దే శ్రీ సార్

## గురు పూర్ణిమ ప్రత్యేక సంచిక

## సద్గురు శ్రీ సుబ్బరామయ్య సార్

ఆషాఢ శుద్ధ పౌర్ణమి
జూలై 24 , 2021

| | |
|---|---|
| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ స్వామివారు దగ్గరకు తీయాలి, అంటే మనలోని ముళ్ళను తొలగిమ్ముకోవాలి అని ఆ మార్గాన్ని అందిస్తూ శ్రీ సార్ సందేశం https://drive.google.com/file/d/1VM_Z5fuPh6AZ0WmSU8IWWGShoLCwqG9X/view?usp=sharing |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ ధర్గాస్వామి

ఏక ఏవ పరో భందు: విషమే సముపస్థితే

గురోః సకల ధర్మాత్మా -తస్మై శ్రీ గురవే నమః




**సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్ సమాధి**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ underlined టైటిల్స్ లను క్లిక్ చేయండి.**

# విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 3 |
| 2 | భక్తుల అనుభవాలు | 10 |
| 3 | సార్ తో (సాయి శివ డైరీ) విషయాలు | 18 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్ లు | 21 |
| 5 | నిత్య సత్యులు శ్రీ సార్ తో అనుభవము | 32 |


## సంపాదకీయం

శ్రీ మాస్టారు వద్దకు ఒక రైతు వచ్చి అతని కష్టాలు శ్రీ మాస్టారికి చెప్పుకుంటాడు. తన గూర్చి శ్రీ సాయినాధుని ప్రార్థించమని, శ్రీ మాస్టారు సాయిని ప్రార్థిస్తే తనకు కష్టాలు తప్పక తీరుతాయని చెప్తాడు. వేడుకుంటాడు. కానీ శ్రీ మాస్టారు "ప్రార్థిస్తాను లే !పో" అని అనరు. నీ కష్టాలకు నీవే విన్నవించుకోవాలి.. మొదలైన విధంగా చెబుతారే కానీ

అతను వేడుకున్నా మాస్టారు బాధ్యత తీసుకోరు. అతనినే ప్రార్థించమని చెప్పి పంపిస్తారు. ఇదంతా చూస్తూ వింటూ అక్కడే ఉన్న శ్రీ సుబ్బరామయ్య సార్ "ఎందుకు సార్! మీరు ఒక్క మాట “ప్రార్థిస్తానులే, వెళ్ళు” అని చెప్పవచ్చు కదా సార్! మీరు ఇదివరకు ఎందరికో సహాయం చేశారు కదా! బాబా అనుగ్రహం పొందటంలో, వారి కష్టాలు తొలగించడంలో అని అన్నారు. శ్రీ మాస్టారు **"ఏమి ఉపయోగం సుబ్బరామయ్య! ఇతనికి ఇప్పటికీ (ఇది వరకు) ఎన్నిసార్లు సహాయం చేసినా ఎక్కువ ధరకు నాసిరకం గింజల అమ్మటం మానాడా?" అని నైతిక పరివర్తన రాకుంటే ఎన్ని చేసినా ఏమి లాభం? అని ముగించారు.**

శ్రీ సార్ "మాస్టరి భోధామృతం” లో ఈ సంఘటన వివరించి **మహాత్ములు మన కష్టాలు, కోరికలు తీర్చడంలో ముఖ్య ఉద్దేశ్యం మనలో ఈ "నైతిక పరివర్తన", "ధర్మాచరణ" పట్ల శ్రద్ధ, అట్టి మార్పు ఆశించే అని తెలుపుతారు**. కరుణాసముద్రుడైన ఈ మహాత్ములు, **సద్గురువు దివ్య లీలల ద్వారా మన ఎన్నో లౌకిక సమస్యలను సులభంగా తీర్చడం**, కోరికలు తీర్చటంలో ముఖ్య ఉద్దేశ్యం, వారికి మన పట్ల గల ప్రేమ, కరుణ మనకు అర్థమై వారి దివ్యశక్తి రుచి చూసిన మనం **కృతజ్ఞతతో, నిర్భయంతో వారు నిర్దేశించిన, భోదించి - ఆచరించి చూపిన సత్య ధర్మంలో నడవగలమనే** అని, అట్టి కృతజ్ఞతతో వారు ప్రసాదించిన తెలివిని సద్వినియోగం చేసుకోకుంటే మన కర్మ మనకు గుణపాఠం నేర్పుతుంది అని శ్రీ మాస్టారు "వెన్నెల పువ్వులు" లో చెబుతారు.

## సద్గురు సందేశము, అండ కలిగే మార్గం - మౌనభోధ

శ్రీ వెంకయ్య స్వామి, "మౌనభోధ" లో కాలము, మనస్సు శ్రద్ధగా సమర్పించి సేవిస్తున్న శ్రీ నాగేశ్వరరావు మాస్టారు గారికి మాస్టారు స్వామివారు ప్రసాదించిన దివ్య స్వప్నాలు ఈ మహాత్ములను ఆశ్రయించిన వారిని వారు ఎలా సన్మార్గంలో నడిపిస్తారో తెలుపుతాయి. శ్రీ సార్ చెప్పిన ట్రినిటీ "భరద్వాజ మాస్టారు, స్వామి, సాయి నాగేశ్వరరావు మాస్టారు స్వప్నంలో i) **సమయ పాలన పై మరింత శ్రద్ధ నిలిపాలని** "పశ్చాత్తాపాలు, ప్రాయశ్చితాలు" అని సందేశం ఇవ్వటం, ii) **రోజూ శ్రద్ధగా నియమంగా చేసే పారాయణ, ప్రదక్షణలు** మరచితే "వాయిదా వేస్తే శిక్షలు తప్పవు అనటం" గుర్తించాలి. మనం నిత్యం చేసే పారాయణ, ప్రదక్షణలు, సత్సంగం, కాలం సమర్పించటం వారికి ఎంత ప్రీతి పాత్రమో! iii) **వాని సహాయంతో వాటిపై శ్రద్ధ పెట్టిన వారి నైతిక మార్పు కూడా శ్రీ స్వామి వారే బాధ్యత వహించడం.** ఉదా: "శ్రీ స్వామి నాగేశ్వరరావు గారి స్వప్నంలో కెలిడియోస్కోప్ లో వారు చేసే చిన్నచిన్న తప్పులను (స్కూలు లోని కాగితాలు వాడటం, చాక్పీస్ లను గుడికి ఇవ్వటం మొ || వాటిని) చూపటం" లో తెలుపుతున్నారు. శ్రీ స్వామివారి వంటి మహాత్ములను శ్రద్ధతో ఆశ్రయించే ప్రయత్నం చేస్తుంటే మనను సంస్కరించి మంచి మార్గంలో నడుపుతారు,

వారి అండను మనకు నిరంతరం ఉండే రీతి మనలను నడిపిస్తారని ఈ సంఘటనలు తెలుపుతున్నాయి.

### సత్సంగము - సంస్కరణ

శ్రీ సార్ సత్సంగం చేసే విధానం చాలా విలక్షణంగా ఉండేది. చాలా సత్సంగాలలో సార్ స్వామికి గల అనుబంధం, స్వామి ఆదేశాలను పాటించడంలో వచ్చిన లోపాలు స్వామికి చెప్పుకోవటం, స్వామి వాటిని వారి దివ్య శక్తితో తొలగించటం మొదలగు ప్రస్తావనలు ఉంటాయి. శ్రీ సార్ వాచా కూడా **సత్సంగం ప్రధాన ఉద్దేశ్యం మహాత్ముల వాక్యాలు బోధలు ఆచరణ అవగాహనతో మనలోని లోపాలు తెలుసుకొని, గుర్తించి వానిని ఆ మహాత్ములకు నివేదించు కొనడం** అని చెప్పేవారు. **సత్సంగంలో ఆ లోపాలను తొలగించుకొనుటకు మహాత్ములు ఏమి చెప్పారో మరలా స్మరించుకోవటం ఎంతో ప్రోత్సహించేవారు**. అలానే ఎందరికో వారి పేరు విషయాలు చర్చించక ఆ లోపాలను ఎలా తెలుపుకోవాలో శ్రీ సార్ ప్రస్తావించి తొలగించడం అనుభవం. ఉదాహరణకు సాయి బలహీనతలను గూర్చి మార్పు రావటం లేదని అతిగా చింతిస్తుంటే ఆ చింతను తొలగించి దానికి తగ్గ ప్రయత్నం ఏమి, ఎలా చేయాలో చెప్పడం, తర్వాత ఆ మార్పు తీసుకు రావటం, శివ బలహీనతలు గూర్చి ఉపవాసం ఉంటే సార్ కు

చెప్పకనే అన్నం తినమని చెప్పి, వ్యాయామం చేయమని సూచించడం మచ్చుతునకలు.

**సద్గురువుకు లోపాలు నివేదిమ్చుకోవటం - అనుగ్రహంతో మార్పు**

**శ్రీ సార్ కు మన బలహీనతల గూర్చి కానీ, లోపాలు దురలవాట్లు గూర్చి కాని నివేదించుకోవటాన్ని కూడా ప్రోత్సహించేవారు.** ప్రసాదు కు విజయవాడలో కొన్ని సందర్భాలలో మనోవికారాలకు గురి అయితే ఫోన్ లో పైపైన విన్నవిస్తేనే అంతః బహిర్ పరిస్థితులు మార్చి తొలగించడం, సాయి **కుసంస్కారాలు చెప్పుకొనేలా చేసి వారి భోధనాదక్ష్యత, సాంగత్యంతో మార్పు తేవటం,** ప్రసాదు వాళ్ళ చెల్లికి "గురువు వద్ద ఏదీ దాచుకోకూడదు" అనే సందేశాన్ని ఇప్పించి లెటర్ వ్రాసేలా చేసి వాటిని మార్పు చేయటం కొన్ని మచ్చు తునకలు. మహాత్ములకు ఎంతో పుణ్యం ఉంటే కానీ వారికీ మన బాధ, లోపాలను నివేదించు కోలేము అని శ్రీ సార్ చిన్న పుస్తకంలో వ్రాస్తారు. అట్టి **పుణ్యాన్ని పెంచే మార్గం గొలగమూడి శ్రీ స్వామి వారి వంటి మహాత్ముల దర్శనానికి తరచు రావటమని అందరినీ ప్రోత్సహించి, అట్టి సౌలభ్యం కలిగించి మన సంస్కారాలను నివేదించు కొనేలా చేసి, నివారించడం** శ్రీ సార్ కే చెల్లింది.

**నిష్కామ కర్మ - సార్ అనుగ్రహము పొందే మార్గము**

శ్రీ సార్ లోపాలను సరిదిద్దటానికి, శ్రీ సార్ సందేశం అనుగ్రహం గా మనలో మార్పు రావటానికి నిష్కామ కర్మ కూడా చక్కని మార్గమని శ్రీ సార్ ఆచరణాత్మక భోధ. గొలగమూడి లో శ్రీ సార్ ని ఆశ్రయించిన అందరిచే **నిష్కామకర్మగా శ్రీ స్వామి సేవలో పాల్గొనే భాగ్యం రోజంతా కల్పించి** వెళ్లిపోయేటప్పుడో లేక, సాయంత్రం సత్సంగాల లోనో లేక పనిచేసే చోట విరామ సమయంలోనో **శ్రీ సార్ సాంగత్యం, సూచనలతో మనలోని లోపాలను తొలగించేవారు.**

## మహాత్ముల సాంగత్యం - శరణాగతి తో సంస్కారాల మార్పు

శ్రీ సార్ కు మాస్టర్ ఆదేశించిన రీతి **"మహాత్ముల సాంగత్యంలో ఉన్నంత మాత్రాన్నే మన ప్రయత్నం తో తొలగించు కోలేని కుసంస్కారాలు మార్పు తేబడతాయి"** అన్నది శ్రీ సార్ తో పరిచయం ఉన్న అందరికీ సంస్కారాల మార్పుకు ప్రసాదించిన ఆలంభాన అనటంలో అతిశయోక్తి లేదు. స్వామి సన్నిధికి రావటానికి శ్రీ సార్ ప్రోత్సహించినంత శ్రీ సార్ మరి దేనికి ప్రోత్సహించ లేదంటే ఆశ్చర్య పడనవసరం లేదు. రవి కుమార్ గారికి వారి విద్యుక్త ధర్మ నిర్వహణలో తగినంతగా శ్రద్ధ వహించలేని సమయంలో శ్రీ సార్ కు విన్నవిస్తే స్వామి ధుని వద్ద కొన్ని గంటలు గడప మంటారు. అలా గడిపి రాగానే ఎంతో నూతన ఉత్తేజంతో చక్కగా విధి నిర్వహణ చేయగలుగుతారు. కష్టాలు, కోరికలకే కాక మన సంస్కారాల మార్పుకు శ్రీ

సార్ సూచించే ఉత్తమమైన మార్గం స్వామి, సాంగత్యంలో గడపడమే అనేది గుర్తించగలము. శ్రీ మాస్టారు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి చీరాల స్వామిని ఇతర మహాత్ములను దర్శించడం ఇచ్చట గుర్తించాలి. శ్రీ సార్ కు రోసి రెడ్డి తాతగారు సూచించిన మాట "స్వామి వారి వద్ద నోరు విప్పితే భ్రష్టు అవుతావు సుబ్బరామయ్య" అన్నది సార్ మాటలలో "గమ్మునా కుక్కలాపడి ఉండటమే. అవసరమైనదంతా స్వామి చేస్తారు, చేయిస్తారు అన్నది" శరణాగతి ఈ సంస్కారాల మార్పుకు, మన లోపాలను శ్రీ సద్గురు కృప తో నివారణ, మార్పు కలగటానికి అత్యుత్తమ చరమ మార్గం అని శ్రీ సార్ ఆచరణాత్మక భోధ. శ్రీ మాస్టారు, జ్ఞానేశ్వర్ మహారాజ్ కూడా **"మాయ నుండి బయటపడే మార్గం సద్గురు సమాశ్రయమే" అని శ్రీ సద్గురు ని తగురీతిన ఆశ్రయించుటకు మనం పుణ్యకర్మలను అవలంబించుటే అని తెలుపుతారు.**

**కన్నీటితో సద్గురువు కు విన్నవిమ్ముకోవటం:**

ఈ రీతి సద్గురుని ఆశ్రయించినప్పుడు, వారి దివ్య స్థితి మనకు హృదయగత మైనప్పుడు **మన లోపాలను కన్నీటితో వారికి విన్నవించుకో గలుగుతామని, అలా జరిగితే అనంత కరుణామయుడైన సద్గురువు వారి దివ్య శక్తి తో మనలోని మాల, మాదిగ మొదలైన చెడు సంస్కారాలను దగ్ధమొనరిస్తారని** శ్రీ సార్ " అవధూత బోధామృతం" లో ఎరుక పరచిన వివరణ సంస్కారాల

మార్పుకు సులభమైన చక్కటి మార్గమని గుర్తించి అలా వారికి శరణాగతి చెందేలా కన్నీటితో నివేదించుకొనేలా మనను సంస్కరించమని ప్రార్థిస్తూ

-సాయి

# లోపాలు సరిదిద్దే శ్రీ సార్
# భక్తుల అనుభవాలు

## శివరత్నం ఇలా చెప్తున్నారు

**ఆలయాల పునరుద్ధరణకు సార్ ఆశీస్సులు:**

ఇది 2003 వ సంవత్సరంలో జరిగిన సంఘటన. మాది కొమ్మిపాడు గ్రామం, సైదాపురం మండలం, నెల్లూరు జిల్లా. అప్పటి మా గ్రామ పరిస్థితి గత ఏడు సంవత్సరముల నుండి వర్షాలు లేక చెరువులు నిండక, పంటలు పండక చాలా దయనీయమైన స్థితిలో ఉంది. మా ఊరిలో మూడు దేవాలయాలు ఉన్నాయి. అవి ముత్యాలమ్మ దేవాలయం, శివాలయం, శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం. ఈ మూడు దేవాలయాల్లో దీపం వెలిగించే దిక్కే లేదు. అన్నీ శిథిలావస్థలో ఉన్నాయి. కొన్ని దేవాలయాల్లో పేకాట ఆడటం, కొన్ని దేవాలయాల్లో గొర్రెలు తోలుకోవటం ఇలా ఉపయోగించు కుంటున్నారు. ఈ ఊరిలో ఇంత కరువు, కాటకం రావడానికి పై దేవాలయాలు బీడు పెట్టటం కారణం అనిపించింది. ఎంత కరువు అంటే

పాడిపశువులను కసాయికి అమ్మటం, దేవుడి పేరుతో ఉన్న వేప చెట్లను కూడా అమ్ము కోవలసి వచ్చింది. అప్పటికే నేను గత నాలుగైదు సంవత్సరాల నుండి (అంటే సుమారు 1998 నుండి) శ్రీ సుబ్బరామయ్య సార్ దగ్గరికి వస్తూ సార్ నుండి ఆధ్యాత్మిక సలహాలు తీసుకుంటూ ఉండేవాడిని. ఆ సమయంలో సార్ కి మా గ్రామ పరిస్థితి విన్నవించి దేవాలయాలలో దీపం వెలిగేలా చూడాలని ఉంది అని చెప్పాను. గ్రామంలో ఉండే పరిస్థితులు చూస్తే ఎవరూ ఒక్క రూపాయి కూడా ఇచ్చే పరిస్థితుల్లో లేరు. అటువంటి పరిస్థితులలో శ్రీ శ్రీ సుబ్బరామయ్య సార్ నాకు 101 నూటొక్క రూపాయలు ఇచ్చి “ఇది ఖర్చు పెట్టకుండా దీనికి రోజూ కడ్డీ వెలిగించి దేవాలయం పని ప్రారంభించు” అని చెప్పారు. నేను సార్ చెప్పినట్లు ఆ డబ్బులకి కడ్డీ వెలిగించి పని ప్రారంభించాను. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అటువంటి క్లిష్ట పరిస్థితులలో 70 వేల రూపాయలు సమకూరాయి. ఇది నాకు చాలా ఆశ్చర్యం వేసింది. డబ్బు లేని వాళ్ళు తమ వంతు రాళ్లను, ప్రభుత్వం వారు అంతకు పూర్వం వారికిచ్చిన సిమెంటును దానంగా ఇచ్చారు. మొదటగా గ్రామ దేవత ముత్యాలమ్మ దేవాలయం పని ప్రారంభించాము. పని మొదలు పెట్టినప్పటి నుంచి ప్రతి రోజు రాత్రి పూట మైకులో పారాయణ, స్వామి నామము నిర్విఘ్నంగా చేశాము. ముత్యాలమ్మ

దేవాలయం పని పూర్తిచేసి గ్రామస్తులందరూ చేత పొంగళ్ళు పెట్టించాము. మరుసటి రోజు నుండి విపరీతమైన వర్షాలు పడి, చెరువులు నిండి పంటలు పండాయి. అలానే మిగతా దేవాలయాలు కూడా శుభ్రం చేసి గ్రామస్తులు పూజ చేసుకునేలా చేయడం జరిగింది.  పై సన్నివేశాల్లో జాగ్రత్తగా పరిశీలిస్తే ఇంతటి గొప్ప కార్యం జరగటానికి సార్ అందించిన ఆశీస్సులే కారణమని, నా సామర్థ్యం ఏమాత్రమూ కాదని స్పష్టంగా తెలిసింది.

నా చేత ఉన్నత చదువులు( B.Ed, M.Ed, M.A.) చదివించుట - ఉద్యోగం ఇప్పించుట:

నేను 1998వ సంవత్సరం నుండి సార్ దగ్గరకు వస్తూ ఉన్నాను. 2003వ సంవత్సరం నుండి సార్ దగ్గర సాయి మాస్టర్ నిలయం లోనే ఉండి పోయాను. ఎందుకంటే నాకున్న సమస్యలకు సార్ నన్ను గొలగమూడి లోనే ఉండి పొమ్మన్నారు. అప్పటికి నేను M.A. ( ఎకనామిక్స్) చదివి ఉన్నాను. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు ఆగిపోయింది. సార్ దగ్గరకు వచ్చేసాను. ఉపాసనీ బాబాకు సాయిబాబా ఇచ్చిన ఆజ్ఞ లాగా నేను కూడా సార్ సన్నిధిలో నాలుగు సంవత్సరములు కచ్చితంగా ఉండాలి

అనుకున్నాను. నాలుగు సంవత్సరాల తర్వాత ఒకరోజు సార్ తో నేను ' సార్ నేను వచ్చి నాలుగు సంవత్సరాలు అయింది. ఇప్పటికీ నాకు ఏ ఉద్యోగం లేదు ఇక ఎంత కాలం ఈ విధంగా ఉండాలి' అని అన్నాను. అందుకు వెంటనే సార్ "నాలుగు కాదు ఆరు సంవత్సరాలు పడుతుంది" అని అన్నారు. కొంచెం నిరుత్సాహపడ్డాను చేసేదేమీలేక. తర్వాత సార్ నా చేత ఉదయగిరిలో B.Ed. చేయించారు. పూర్తి చేసి వచ్చిన తర్వాత వెంటనే ఉద్యోగం వచ్చింది. ఆలోచించి చూస్తే సార్ అన్నమాట (నాలుగు సంవత్సరాలు కాదు ఆరు సంవత్సరములు పడుతుందని) ఉద్యోగం వచ్చేనాటికి అర్థమైంది. తర్వాత కూడా చేయించారు. అనివార్య కారణాల వల్ల ఆగిపోయిన చదువు శ్రీ సుబ్బరామయ్య సార్ దయ వల్ల చదువుకోగలిగాను. మనకు కావలసినది మరియు అవసరమైనది గురు సాంగత్యము, గురు సేవల వలన సిద్ధిస్తుంది అనుటకు సందేహం లేదు.

**అహంకారం అనే మత్త గజాన్ని శాసించే - సద్గురు సింహము**

ప్రసాద్ 2004/5 లో ప్రతి చిన్న విషయానికి అందరితో వంతులు పెట్టుకునేవాడు. సార్ రెండు వారాల పాటు కాకబలి పెట్టమని సత్సంగంలో చెప్పేవారు. చిత్రంగా ప్రసాద్ బెంగుళూరు వచ్చిన మొదటి రోజులు ఆహారం

తినేటప్పుడు భావ పూర్వకంగా కాకబలి పెట్టినప్పుడు వంతులు పెట్టుకోవాలంటే ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కరితోనూ పెట్టుకోవాలి. అది ఎంత అసమంజసమో అని అనిపించింది. దాని తర్వాత అతనికి వంతులు పెట్టుకోవటం తగ్గింది.


## మదన్ మోహన్ (సూళ్లూరుపేట) ఇలా చెప్తున్నారు

సంస్కారాల మార్పే సాధన అన్నారు శ్రీ సుబ్బరామయ్య మాస్టారు. నేను సాధన లో ఉన్నానో లేనో తెలియదు కానీ శ్రీ సార్ నా జీవితంలోకి ప్రవేశించాక నాకు తెలియకుండానే నాకున్న కొన్ని జంతు సంస్కారాలను మార్చారు. అందులో ముఖ్యంగా

1. నా చేత మాంసాహారం తినడం మాన్పించారు. దీనివలన కొంత సాత్త్విక స్వభావం అలవడింది.

2. కనీసం రోజులో ఒక్కసారైనా భగవంతుణ్ణి నిష్కారణంగా ఆయన ప్రసాదించిన వాటికి, మనకు ఉన్నవాటికి కృతజ్ఞతతో స్మరించుకోవడం, ఇంతకుముందు కేవలం కష్టమైన సందర్భాలలోనూ మరియు లేని వాటిని (కోరికలను) అడిగే సందర్భంలో మాత్రమే స్మరించుకోవడం అలవాటు.

3. పరిస్థితులను ఉన్నది ఉన్నట్టు అంగీకరించడం, ఇంతకుముందు నేను అనుకున్నట్లు జరగకపోతే విపరీతంగా బాధపడటం, ఆయా వ్యక్తులను,



పరిస్థితులను చాలా కాలం పాటు నిందిస్తూ ఉండడం చేసేవాడిని. ఇప్పుడు కూడా ఈ భావాలు మనసులో ఉన్నప్పటికీ వాటికి బలం కొంత వరకు తగ్గించారు శ్రీ సార్, పూర్తిగా ఎప్పటికి తొలగిస్తారో?

4. భగవంతుడు అంటే కేవలం గుడిలో విగ్రహం లో మాత్రమే ఉంటాడు అనుకునే ధోరణి నుంచి ఆయన సర్వవ్యాపకుడు, సర్వజ్ఞుడు, సర్వ సమర్ధుడు అనే అవగాహన కలిగించి (లీలల పారాయణ, స్వానుభవాలు ద్వారా) ఆయన మనకు నిరంతరం బోధించే బోధలను కొన్ని గుర్తించేటట్లు చేయడం, ఇంకా గుర్తించాల్సినవి ఎన్నో ఉన్నాయి..

5. కష్టాలు ఎందుకు వస్తాయి? కొన్నిసార్లు మనం అనుకున్నవి జరుగుతాయి మరి కొన్నిసార్లు జరుగవు!, ఎందుకు కొంతమంది నిష్కారణంగా మనకు దూరమవుతారు? ఎప్పుడూ మనం ఒకే లాగా ఉండలేకపోతున్నాము ఎందుకు? ఇటువంటి ఆలోచనలు నాకు ఎక్కువగా ఉండేవి... శ్రీ సార్ పరిచయంతో కర్మసిద్ధాంతం, ఋణానుబంధం అనుసరించి మన జీవిత అనుభవాలు నిర్ణయించబడతాయని, కానీ సద్గురువుకి సంపూర్ణ శరణాగతి చేసినవారి లెక్కలన్నీ ఆయన చేతిలో ఉంటాయి అన్న అవగాహన వచ్చింది... ఆచరణ ఎప్పటికో?

6. ఆ మహనీయుని ప్రేరణతో మొదలుపెట్టిన పనులను సాధ్యమైనంత వరకూ కొనసాగించడం, ఇంతకుముందు కొద్ది రోజులు మొదలు పెట్టి ఆ తర్వాత ఆపివేసేవాడిని.


7. తక్కిన విషయాలమీద ఆలోచనలు తగ్గిపోవడం, ముఖ్యంగా సినిమాలు, రాజకీయాలు మీద ఆసక్తి తగ్గిపోవడం.

8. ఇతర గ్రంధములు ఏమి చదివినా చక్కగా అర్థమవడం, అవధూత లీల గ్రంథం పారాయణ తర్వాత ఇతర ఆధ్యాత్మిక గ్రంథాలలో సారం ఇంతకు ముందు కంటే చక్కగా బోధపడటం!

9. ఇంతకుముందు నేను నా చుట్టుపక్కల వారి కంటే అన్ని విషయములలో ముందుండాలి, అందరిలో గొప్పగా ఉండాలి, ఆధ్యాత్మిక పుస్తకాలు చదివి పెద్ద పెద్ద (ముక్తి, మోక్షం) విషయాలు మాట్లాడితే చాలా గొప్ప అనే భావం లో ఉండే వాడిని, ఈ అనంత విశ్వంలో మన ఉనికి అణు మాత్రమేనని భగవంతుడు మనల్ని ఏ పరిస్థితుల్లో ఉంచితే ఆ పరిస్థితులను ఉన్నది ఉన్నట్లు అంగీకరించి ధర్మాన్ని చక్కగా ఆచరించడమే జీవిత లక్ష్యం అన్న అవగాహన వచ్చింది...ఆచరణ ఆయన సంకల్పానుసరమే!








10. వృత్తి ధర్మము, కుటుంబ భాధ్యత, ఆధ్యాత్మికత మధ్య సమన్వయం కొంతవరకు వచ్చింది, ఇంతకుముందు ఏదో ఒక దానిని ఎక్కువ అనుకొని మిగతా వాటిని పట్టించుకునే వాడిని కాదు.

ఇంకా మారాల్సినవి ఎన్నో ఉన్నాయి. అందులో ముఖ్యంగా అహంకారం : ఎన్ని జన్మల నుంచి వస్తుందో గానీ అహంకారం తెలియకుండానే నరనరాల్లో జీర్ణించుకుపోయి ఉంది, మీ ఆలోచనలు అన్నీ అహంకారమే అన్న శ్రీ సుబ్బారామయ్య సార్ మాటను పూర్తిగా ఎప్పటికి ఆచరిస్తానో?

సోమరితనం : దీన్ని రూపుమాప లేక పోతున్నాను. శారీరక, మానసిక సోమరితనాన్ని రూపుమాపమని ఆ మహనీయుని వేడుకుంటున్నాను.


నా ఆలోచనల గురించి ఇతరులు ఏమనుకుంటారో అనే భయంతో నిరంతరం దాచుకునే స్వభావం నుంచి అందరికీ ఈ విధంగా పంచుకునే సంస్కారాన్ని కూడా ఆ మహనీయుడే ఇచ్చారు. మారినవి చాలా కొద్ది మాత్రమే, మారవలసినవి ఎన్నో ఉన్నాయి.. కానీ ఏ రోజుకైనా ఆ కరుణామయుడు కచ్చితంగా నన్ను శుభ్రమార్గంలో ఉంచుతాడని గట్టి విశ్వాసం, ఎందుకంటే ఆయన మొండి దున్నపోతులతో వ్యవసాయం చేసే స్వామి (సార్) మరియు జలగ స్వామి కాబట్టి...


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

జై సద్గురు దేవా!

ఓం నారాయణ - ఆది నారాయణ

# <u>శ్రీ సార్ తో (సాయి శివ డైరి విషయాలు)</u>

ఓం శ్రీ సాయిరాం

18-07-2004

"చిన్న తప్పు అయినా తప్పే!" - "అన్ ఫిట్, తీసేయ్" - అరటిపండు తినడం - కలలో స్వామి వెంటనే హెచ్చరించడం. సరే! ఆయన చెప్పారు. స్వామి భలే చెప్పారు! అని అనుకున్నానే గానీ, తప్పులు చేయకుండా ఉంటున్నానా?. చెప్పినా వినకపోతే రెండు, మూడు సార్లు చూస్తారు. తరువాత "పోయే వాళ్ళని పోనిచ్చేదే కదయ్యా !" అంటారు అన్నారు సార్.

"శరణాగతి చెందితే అంతా ఆయనే చేస్తారు. తప్పు చేయనివ్వరు. ఏమాత్రం, కొంచెంగా మనకు దీని సంగతి చూడాలి, ఎందుకు చేయలేను? అని ఉన్నా మాయ ఎప్పుడో ఒకతూరి ముంచేస్తుంది. తప్పు చేయిస్తుంది. నేనేమీ చేయలేను. **నువ్వే చేయించు అని పూర్తిగా శరణాగతి చెందాలి.**

అహంకారం అనే మత్తగజం- మదించి దానికి పిచ్చిరేగితే ఒకొక్కతూరి పెద్ద పెద్ద భవనాలు అయినా కుంభస్థలం తో ఒక దెబ్బ కొట్టిందంటే బీటలు వారాతాయి (Creaks వచ్చేస్తాయి). ఇంకా కొడితే బిల్డింగులు

కూలిపోతాయి. కానీ దానమ్మ భడవ, సింహం ఇంత చిన్నగా ఉన్నా ఎగిరి దాని కుంభస్థలం పై పంజా తో చీల్చి, పచ్చి నెత్తురు తాగుతుంది. లేకుంటే ఇంకెవ్వరూ ఆ మదగజాన్ని ఆపలేరు. సద్గురుసింహం శరణాగతి చెందితే అలా చేస్తారు.

చిన్న తప్పయినా తప్పే- అని చాలాసార్లు హెచ్చరించారు.

కొద్ది రోజుల క్రితం ధ్యానంలో ఎక్కువగా work గురించే ఆలోచనలు రావడం, నేను సార్ ను అడిగితే "మంచిదే!" అన్నారు. మనసులో "వర్క్ బాగా చేస్తున్నానని !, ఇంక వేరే ఏమీ (ఆలోచనలు నాకు) లేవని" ఇలా భావాలు ఏర్పడ్డాయి. అంటే నేనే స్వయం కృషితో వర్క్ బాగా చేస్తున్నట్లు.

(తరువాత) అందుకే కాబోలు, ఒకరోజు ఉన్నట్టుండి మనసు మారిపోయింది. ఇష్టం వచ్చినట్లు పరిగెత్తింది. అసలు సార్ ఇంతకుముందు హెచ్చరించినప్పటినుండి (కొన్ని నెలలుగా) నా ప్రయత్నం లేకుండానే దానంతటది అదే అడ్డమైన వన్నీ తినడం కంట్రోల్ అయ్యింది. మళ్ళా ఒక్కసారి కూడా తినలేదు. అట్లాంటిది ఆరోజు అడ్డదిడ్డంగా తినడం, పిచ్చి పిచ్చి ఆలోచనలు, ఇలా అయింది. ఆ రోజు రాత్రి సార్ తో చెప్పుకో గానే మార్చేసారు. బాగానే ఉంది. అంటే వర్క్ జరగడం, అసలు మిగిలినవి

అన్నీ కంట్రోల్ కావడం అంతా ఆయన కృపే కదా! అన్ని ఆయనే చేస్తున్నారు. (ఇది మరువ కూడని సత్యం.)

**చాలా ఆశ్చర్యకరమైన విషయం:** ప్రతిసారీ ఏదైనా పని చెబితే, అది చేయగానే సార్ థాంక్యూ అని చెబుతారు. కొన్ని సంవత్సరాలుగా అలాగే జరుగుతోంది. అందరికీ అలాగే చెబుతారు. ఒకటి రెండు నెలల క్రితం ఒకసారి అలా చెప్పినప్పుడు "సార్ మీరు థాంక్యూ చెప్పడం ఎందుకు ? ఎన్ని జన్మలు ఉన్నాయో, అన్ని జన్మలలో కుక్కగా పుట్టి మనింటి ముందు కాపలా కాసినా స్వామి ఋణం తీర్చుకోలేను" అంటుండగా, సార్ చేతితో తడుతూ "ఛ! ఊరుకో" అన్నారు. అది మొదలు మళ్ళా ఒక్కసారి కూడా థాంక్యూ చెప్పలేదు. అసలు అంత అలవాటయింది మర్చిపోకుండా, చెప్పకుండా ఉండటం, ఒకేసారి మార్చుకోవడం మామూలు వారికి సాధ్యమా ? అలవాటు ప్రకారం వచ్చేయ్యదూ?

ఒకరోజు అన్నయ్య అమ్మ మద్రాస్ బయలుదేరేముందు అన్నయ్య అమ్మ తో సార్ కు కొంత అమౌంట్ డబ్బు ఇద్దామని అడిగాడు. అమ్మ మళ్ళీ నువ్వు ఏదైనా అవసరమైతే నాన్నగారిని అడిగేటట్టు ఉండకూడదు, కొంత ఉంచుకుంటూ ఉండాలి. సార్ దగ్గర ఉండబట్టే కదా మనకు ఆపరేషన్ కు 50,000 ఇచ్చింది. ఏమీ లేకుండా ఉంటే ఎలా ఇవ్వగలరు? అని చెప్పింది.

అన్నయ్య కొద్దిగా బాధపడుతూ ఏదో అన్నాడు. అమ్మ “నీ ఇష్టం! ఈ సారికి చేసిన తర్వాత నీకు ఎంత ఇవ్వాలనిపిస్తే ఇవ్వు, నన్ను అడగనవసరం లేదు”, అంటూ కొంత సంభాషణ జరిగింది. ఇద్దరి మనసులు కలత చెందాయి. తీరా వెళ్లేటప్పుడు సార్ కి ఇస్తే తీసుకోకుండా “డబ్బు ఇప్పుడు ఎందుకు ?” అన్నారు !

# సార్ లెటర్స్

<u>22-09-1994 న శ్రీమతి దారా జయలక్ష్మి గారికి :</u> చాపల్యం, కోపం పోయే మార్గం - సద్గురుని పై విశ్వాసం

గొలగమూడి, 22-09-1994

పూజ్య గురుబంధువు శ్రీమతి దారా జయలక్ష్మి గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు, ఉభయకుశలోపరి.

1. శ్రీ దర్గా స్వామి వారు మీ చేత తంతుకుని విషయం తీయించి చదివించారు. ఎంతో మంచిది. తంతుకునకు ఎంత మంచి విశ్వాసము ఉందో వారి గురువుగారి యందు మనము ఊహించలేము. నోటితో చెప్పలేము. కాగితంపై వ్రాయలేము. వారి వంటి దివ్యమైన అనుభవం మనం

పొందలేము గదా. **శ్రీ గురుమూర్తి ఎడల తంతుకుని వంటి విశ్వాసము మనకుండాలి. మన విశ్వాసం మేరకు శ్రీ గురుని సహాయం మనకందుతుంది. శ్రీ గురుడు సర్వత్రా ఉన్నాడనే విశ్వాసం మనకు ధృడంగా ఉండాలి. శ్రీ గురుని సంకల్పముతో మనలోని బలహీనతలు తప్పక రూపుమాపబడతాయి. అయితే మనకట్టి విశ్వాసం వారి ఎడల మనకుండడమే ప్రధానమైన విషయము.**

2. జిహ్వ జయించలేకపోతున్నానని అనుక్షణం బాధపడుతుంటే ఆ బలహీనత మనలో మరింత మేర పాతుకుంటుంది. మీ బాధను కన్నీటితో ఆ గురుమూర్తికి నివేదించండి. తప్పక కరుణిస్తాడు. జిహ్వాచాపల్యం ఏ పదార్థాల మీద ఉందో ఆ పదార్థాలు కొని అందరికీ పంచండి. పంచేటప్పుడు తినేవారు సాయి రూపాలుగా భావించండి. తప్పక శ్రీ గురుని కరుణ కలుగుతుంది.

3. కోపము పోవాలి అని అడిగామని వ్రాసారు. శుభం. భగవద్గీతలో కోపమెందుకు వస్తుందో చెప్పారు కృష్ణపరమాత్మ. ఈ కోపం 3 విధాలు (1) జ్ఞానుల కోపం (2) ధర్మాత్ముల కోపం (3) మూర్ఖుల కోపం.

(1) జ్ఞానుల కోపం నీటి మీద వ్రాసిన అక్షరం లాగ మరుక్షణంలో మాయమవుతుంది.

(2) ధర్మాత్ముల కోపం ఇసుక మీద వ్రాసిన అక్షరం లాగ కొన్ని క్షణాల తరువాత సమసిపోతుంది.

(3) మూర్ఖుల కోపం రాతిపై చెక్కిన అక్షరం లాగ శాశ్వతంగా ఉండి పోయి ఎదుటివారికి హాని చేయాలని ప్రయత్నిస్తూ అలా చేస్తుంటారు.

(భక్తుల) మన కోపం క్రమంగా మార్పులు చెందుతూ జ్ఞానానికి దారి తీస్తుంది. జ్ఞానులను చేస్తుంది. మీకు త్రాచుపాము కధ తెలుసనుకుంటాను. ఒక త్రాచుపాము సాధువును తరుణోపాయం అడిగిందట. నీవు ఇతరులకు హాని చేయకుంటే, నీవు తరించగలవని తెల్పినాడు. అది మొదలు, అది అమాయకుడైన పిల్లవాని వలె అందరి చేత దెబ్బలు తింటూ వళ్ళంతా గాయాలై చావలేక బతికే ఉంది. ఆ సన్యాసి రెండవ సారి కనిపిస్తే తన దీనగాధ వినిపించి ఏడ్చిందట. ఆ సాధువు, ఓసి పిచ్చి తల్లీ "ఇతరులకు హాని చేయవద్దంటే కరవవద్దని చెప్పాను గానీ, బుసకొట్టి భయపెట్టవద్దని చెప్పానా? నీ ఆత్మరక్షణకు పరిగెత్తి వెళ్లవద్దని చెప్పానా అని సలహా ఇచ్చాడట. అది మొదలు ఆ పాముకు బాధలు తొలగి అలాగే నడుచుకుంటూ సుఖపడిందట. మనమూ అంతే. కోపానికి మూలం కోరిక. అది చిన్నదే కావచ్చు. పెద్దదే కావచ్చు. కోపం వలన బుద్ధి నశించి, మంచి చెడ్డలు తెలుసుకొని ఆచరించ లేక ఆత్మవినాశము కొని తెచ్చుకుంటాము. కనుకనే శ్రీ స్వామి వారు “ఆశపోతే అంతా పోతుండ్లాయ్యా” అన్నారు.

**అల్లామాలిక్ అనే మాటకు వ్యతిరేకమయినదే ఈ కోరిక - కోపము.**

**అల్లా ఎలా నడిపిస్తే అలా చూస్తూ కూర్చోవడం నేర్చుకోవడమే సాధన. మన లోపల నుండి రాగం. అంటే కోరిక పోతే అన్నీ సమకూరుతాయి. కోపాని కంటే ముందు, కోరిక లేకుండా సర్వగతుడైన శ్రీ గురుమూర్తిని స్మరిస్తుంటే సర్వమునకు కర్తయైన శ్రీ సద్గురుమూర్తి సర్వము సమకూర్చగలరు.**

నమస్కారములతో

పె. సుబ్బరామయ్య.

శరీరంలో త్రిమూర్తులు ఉంటారని చెప్పారు. దాని అర్థం మనకు అనవసరం. “కూరలో ఉప్పు సమంగా వేసుకొని రుచిగా తినడం అవసరం గాని, ఉప్పు ఏ ఏ మూలకాలతో చేశారు, ఆ మూలకాల స్వభావం ఏమి?, ఇదంతా మనకు అవసరం లేదు కదా”. **మనకు సాధన ముఖ్యం. అది శ్రీ గురుని పాదాలు తంతుకునిలాగా పట్టుకుంటే శ్రీ గురుడే సర్వం సమకూర్చగలరు. విశ్వాసంతో పారాయణ, మననము, నిధి, ధ్యానము చేస్తుండండి. సకాలంలో సర్వమూ సమకూరగలదు. శ్రీసాయి, శ్రీ స్వామి లాంటి మహనీయుల చరిత్రలు పారాయణ, చర్చ, ఆత్మలో గానీ ఇతరుల తో గానీ చేస్తుంటే సర్వమూ సమకూడగలవు.**

--------- సద్గురు దేవా శరణం శరణం ---------


**<u>16-03-1999 న శ్రీమతి లక్ష్మక్క గారికి</u> : శ్రీ దర్గాస్వామి సందేశం (మార్జాల కిషోర న్యాయం) - శ్రీ సార్ వివరణ**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడి, 16-03-1999

పూజ్య గురుబంధు శ్రీమతి లక్ష్మక్క గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. ఉభయకుశలోపరి. మీ సత్సంగం తరఫున శ్రీ దర్గా స్వామి వారితో మీ అందరి అనుభవాలు వ్రాసి పంపించారు. చాలా సంతోషము. శ్రీ దర్గాస్వామి వారిని చూచే భాగ్యము నాకు కలుగలేదు. శ్రీ స్వామి వారి దయ ఎలా ఉంటే అలాగే జరుగుతుంది.

మీతో వారు మాట్లాడిన మాటలన్నీ ఒక ఎత్తైతే "పిల్లి, పిల్లను పట్టుకోవడం" అన్నమాట ఒక ఎత్తు. ఇందులో మనము పిల్లల వంటివారము, ఆ సద్గురుమూర్తి పిల్లిలాంటి వారు. వారు మనలను ఎంతో జాగ్రత్తగా పట్టుకొని గమ్యం చేరుస్తున్నారు. గనుక మనకెలాంటి చింతలేదు. **మన కర్తవ్యమొక్కటే - కదలకుండా ఉండటం. ఆ సద్గురుమూర్తి క్షేమంగా మనలను గమ్యం చేర్చేందుకు ఆస్కారమివ్వడమే. ఆచరణకు ముందు మన హృదయంలో అలాంటి మార్పు జరగాలి గదా ? ఆ మార్పు తెచ్చే బాధ్యత శ్రీ గురురాయునిది. మనకు తెలియకుండానే మన హృదయంలో అలాంటి మార్పు తెస్తారు. మనకు జరిగే సన్నివేశాలన్నీ "మన మంచికే సద్గురు మూర్తి జరిపిస్తున్నారు" అన్న ఎరుక ఏమారకుండా, మనకు వ్యతిరేకంగా ఉన్న వాటికి కూడా కృతజ్ఞతా భావంతో ఉండాలట.** ఎందుకంటే ఆ సన్నివేశం ప్రస్తుతానికి మనకు వ్యతిరేకంగా మన దృష్టిలో ఉండవచ్చు. కానీ శ్రీ సద్గురు

మూర్తికి అది మన మంచికేనని చక్కగా తెలుసు. గనుకనే ఆ సన్నివేశం జరుగనిస్తున్నారు. పిల్లి తన పిల్లను పట్టుకొని కొత్త స్థలానికి చేర్చేటప్పుడు, ఆ పిల్లకు ఎంతో అసౌకర్యంగా బాధగా కూడా ఉంటుంది. కానీ పిల్లిపిల్ల క్షేమాన్నే దృష్టిలో పెట్టుకొని తల్లి అలా చేస్తుంది. గనుక తమకు నేను చెప్పనక్కరలేదు. తన కప్పచెప్పబడ్డ ప్రతి పైసాను భగవంతుని వద్దకు చేర్చే బాధ్యత శ్రీ సాయినాధుని భుజస్కందాలపై ఉంది. ఆచరణను అనుభవం ద్వారా తేవచ్చు. మాటలు చెప్పి మన నడవడి మార్చవచ్చు. మాటలకందని విధంగా దృష్టి తోనే మనలో మార్పు తేవచ్చు. **ఏది ఏమైనా ఆ శ్రీ గురురాయుని చేతిలో కీలుబొమ్మల వలె ఆడడం తప్ప మనకు స్వేచ్ఛ లేదని గుర్తించి మనకు నలుమూలల నుంచి వచ్చే సలహాలు శ్రీ గురుమూర్తి మనపై ఎనలేని దయతో పంపినవేనని మన సాధనకు పనికి వచ్చే సూచనలు సలహాలు పాటిస్తుంటే క్షేమంగా గమ్యం చేరుతాము. వివేకం పెంచుతారు. సర్వం చూస్తారు. లౌకిక, ఆధ్యాత్మిక బాధ్యతలు మనకేమీ లేవు. మన బాధ్యతలన్నీ వారివే.**

**నీ పాదాల చెంత చేరాను. నా పై కరుణించి గమ్యం చేర్చు తండ్రీ అని మాత్రం నమస్కరిస్తూ పఠన, మనన, నిధి ధ్యాసలు చేస్తుంటే సర్వం వారు ఒనగూర్చుతారు.**

**మనం వారి మాటలు అర్థం చేసుకున్నా, చేసుకోకపోయినా ఆ విశ్వరూపుడు మనలో ప్రేరణ పెట్టి మనలో అవసరమైన మార్పు తెచ్చి**

**తీరుతారు. మన రైలు track పైన ఉంటే గమ్యం చేరడం తధ్యం.** మన బోగీలు పట్టాలు తప్పితే మరుక్షణమే accident, గమ్యం చేరలేము.

శ్రీ గురుమూర్తి మనకు తగు ఆచరణ, మార్పు తీసుకు రావాలని ఆశిస్తూ

నమస్కారములతో, సుబ్బరామయ్య

మర్కటకిశోర న్యాయం కాకుండడమే మన అదృష్టం. మర్కట కిశోర న్యాయంలో కోతిపిల్ల తల్లిని పట్టుకోవాలి గదా. గనుక పిల్ల కోతికి బాధ్యత ఉంది, మీకలాంటి బాధ్యతలేదు చాలా సంతోషం.

**-------- సద్గురు దేవా శరణం శరణం --------**

<u>27-8-05న శ్రీమతి లక్ష్మక్కకి:</u> మాష్టారి అడుగు జాడలలో నడిచేందుకు తీవ్ర ప్రయత్నం చేయాలి

గొలగమూడి, 27-8-05

పూజ్య గురు బంధువులైన లక్ష్మక్క గారికి చి||సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పె.సు. వ్రాయడం. **శ్రీ స్వామివారి అడుగుజాడలలో గానీ శ్రీ మాస్టారి అడుగుజాడలలో కానీ శ్రీ సాయీశుని మార్గములో మనం సంపూర్ణంగా నడవలేకపోయినా ఫరవాలేదు. నడిచేందుకు తీవ్ర ప్రయత్నమైనను చేయాలి. తీవ్ర ప్రయత్నం కూడా చేయలేకున్నామంటే ఆ మహనీయులు అంగీకరించరు.** వారేమి మనలను

మితిమీరిన కష్టం చేయమనడం లేదు. మనస్సంతా వారి కర్పించమనడమూ లేదు. **ప్రతి నిత్యము కొంతకాలం వదలకుండా నామం చేయమనుచున్నారు. అన్నం బయట పెట్టేటప్పుడు మన కృతజ్ఞతా భావం ఎంత తీవ్రంగా హృదయ స్పందనతో ఉంటుందో చూచుకోమన్నారు. ఈ విషయంలో 2సం|| క్రిందటి నా భావనకు నేడు నా భావనకు చాలా భేధముంది**. నేను శారీరక బలములో చాలా బలహీనుడనయ్యాను. కానీ నా భావనలో చాలా మార్పు వచ్చింది. **మంచినీళ్ళు త్రాగుతుంటే పంచభూతాత్మ స్వరూపాయ నమః అనే మాట రోజులో ఎన్నిమార్లు త్రాగితే అన్ని మార్లు గుర్తు రావడం ఎంత విచిత్రమో గదా!**

**మందిరం వాళ్ళు పూజ చేయవద్దు అంటే ఇంతకు ముందు వాదనకు దిగేవాణ్ని. కానీ నేడు అంతయూ మన మేలునకే. శ్రీ స్వామి సర్వ సమర్థులు గనుక ఇది నా మంచికే అనే భావన చెదరకుండా ఉంది. ఇది నాకే విచిత్రంగా ఉంది.** ఇది ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది. సప్త సముద్రాల అవతల ఉన్నా నిన్ను కాపాడుతానని సాయికి వారి గురువు చెప్పినా సాయికి కష్టాలు తప్పాయా. కుస్తీలో ఓడిపోయి ఊరి వెలుపల ఉన్నాడు. అందరూ తెచ్చుకునే నీటి తొట్టిలో తన డబ్బాను ముంచ నివ్వలేదు. అంతటి మహానీయునే చంపాలని కర్ర ఎత్తాడు. వెలుగులోకి రాని ఇంకెన్ని బాధలు పడ్డాడో. మాష్టారి గారికి ఆ పూటకు బియ్యం లేవు. ఇంటి బాడుగ కట్టగలడా. భార్య వైద్యానికెట్లా? వచ్చే అతిధులనేమి చేయాలి. కులభ్రష్టుడని

వెలివేయడం, తన సొమ్ము తిన్నవారే తనపై దుమ్మెత్తి పోయడం. వారికే తప్పనివి మనకు తప్పవు గదా? అంతయూ మన మంచికే.

పె.సుబ్బరామయ్య.

********* సద్గురు దేవా శరణం శరణం *******

24-04-1997 న రాజకుమార్ కు : సంపాదన, మహాత్ముల సన్నిధి

గొలగమూడి, 24-04-1997

Dear Rajkumar!

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ పె. సుబ్బరామయ్య వ్రాయడం. నీ letter చేరింది. శుభం, చక్కగా ఉద్యోగం చేస్తూ అది భగవంతుని సేవగా భావించి చేయి.

అహం వైశ్వానరో భూత్వా – అనే శ్లోకంలో (భగవద్గీత) ప్రాణులందరి ఆకలిని నేనై, వారు భుజించు నాలుగు రకముల ఆహారమును జీర్ణము చేయుచున్నాము అని చెబుతారు. గనుక **మనము సంపాదించేది ఎందుకు? ఆకలిని తృప్తి చేయుటకు, అంటే ఆ పరమాత్మను సేవించుటకు అని అర్థము. కనుక మనం చేసే ప్రతిపని ఆకలి కొరకే? గనుక పరమాత్మ సేవయే అవుతుంది.** మన భావం ప్రధానం అన్న మాట. "కష్టపడి పనిచేయి, దేవుని నామం ఉచ్చరించు" ఇది శ్రీ సాయినాధుని ఆజ్ఞ. **నిత్యం హృదయపూర్వక పూజ, పారాయణ చేసుకుంటూ సిటీలో అడ్డ తిరుగుళ్ళు**

**మానివేస్తే బోలెడంత టైం కలిసి వస్తుంది.** వీలున్నప్పుడంతా చార్మినార్ ఏరియాలోని గౌళిపుర గాంధిబొమ్మ దగ్గర బోరింగ్ శ్రావణకుమార్ గారి ఇంటిలోని శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధిలో సాధ్యమైనంతసేపు గడుపు. **Holiday రోజు అన్ని ప్రోగ్రామ్లు మానుకొని శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధి వదలకుండా కూర్చోవటం అలవాటు చేసుకో.** సాయినాధుడు నిన్ను కరుణించి Hyderabad పంపారు. **శ్రీ శ్రీ నాంపల్లిబాబాగారివంటి మహాత్ముల సన్నిధి అందరికి లభించదు. ఆ సన్నిధి సద్వినియోగం చేసుకో. "నిప్పు దగ్గర కూర్చొని నా గుడ్డలతడి ఆరబెట్టమని ప్రార్థించనక్కర లేకుండానే తడి ఆరిపోతుంది. అట్లాగే మహనీయుల ప్రత్యక్ష సాన్నిధ్యంలో కూర్చున్న మాత్రాన మన సాధనతో నిర్మూలించుకోలేని దుష్టసంస్కారాలు వాటంతటఅవే కడిగి వేయబడతాయి అని పూజ్య శ్రీ భరద్వాజ మాస్టారు చెప్పారు. అందుకే నన్ను శ్రీ వెంకయ్యస్వామి వారి సన్నిధి వదిలిపెట్టవద్దని పదే పదే చెప్పారు.** గనుక నీవు ప్రస్తుతం శ్రీ నాంపల్లిబాబాగారిని వదిలి పెట్టవద్దు. వీలుంటే ఆ ప్రాంతంలో రూమ్ తీసుకొని ఉంటే నిత్యం వారి సన్నిధి లభిస్తుంది.

ప్రకృతిప్రకాశ్, ప్రకృతివైద్యశాల, బేగంపేట, హైదరాబాద్

హైదరాబాదులో నీవుండే ఏరియాలో ప్రకృతివైద్యశాల

శ్రీ స్వామి వారి భక్తుల కొరకు వెతకవద్దు, వారికై వారే పరిచయం అవుతారు. శ్రీ నాంపల్లిబాబాగారే నీకు సర్వస్వం అనుకో. మాస్టర్ గారు 1979 లో చెప్పిన మాటలు 16-04-97 సాయిబాబా పత్రికలో వేస్తారు. అది

చదువుకో. నీకు సాయిబాబా పత్రిక రాకుంటే కష్టములోనైనా సంవత్సర చందా కట్టి సాయిబాబా పత్రిక తెప్పించుకో. అన్నిపత్రికలూ దాచిపెట్టు. అవి వెల కట్టలేని ఆణిముత్యాలు. మాస్టర్ గారి చరిత్ర రిలీజ్ అయింది. హైదరాబాదు కూడా వస్తాయి.

చింతా లక్ష్మినారాయణ, 5-1/10, 6 New Maruthi Nagar, Kothapet, హైదరాబాద్ – 500035. వీరు మన దమ్మపేట శ్రీరామశాస్త్రి, లక్ష్మక్కగారి బంధువు. వీరిని కలుసుకో. నీవు ఎక్కడ వున్న నిత్యం ½ గంట పిల్లలతోనైనా సత్సంగం చేస్తుండు. Rolling stone gathers no mass. తిరుగలికి ఏమి అంటుకోదు అని సామెత ఉంది. తిరిగినందున ఏమీ ప్రయోజనం లేదు. లోకం నుండి పకడ్బందీగా బయటపడి మన డ్యూటీ, పూజ, పారాయణ, సత్సంగం, శ్రీ నాంపల్లిబాబాగారి సన్నిధిలో నీ కాలం సద్వినియోగం చేసుకో. మనం మన శ్వాసలు ఆగిపోయాక ఏమీ చేయలేము. ఆగకముందే ఏమైనా చేయగలిగింది. లెటర్ వ్రాస్తుండు. నీ సందేహాలకు జవాబు వ్రాస్తుంటాను. ప్రతి జాబులో అడ్రస్సు వ్రాయి.

ఆశీస్సులతో, పె. సుబ్బరామయ్య

********* సద్గురు దేవా శరణం శరణం *********

## నిత్య సత్యులు శ్రీ సార్ తో అనుభవము

శ్రీ రామ కృష్ణ బట్టు కు జూలై 05 2021 శ్రీ సార్ అనుగ్రహించిన దివ్యనుభావాన్ని ఇలా పంచుకుంటున్నారు:

I was flying to Udaipur today for office work. I thought....If I get darshan from any mahatma in Udaipur, it will be good. The soon I landed and switched on my mobile saw the above pic of SIR (Sir Samaadhi pic on that day) 🙏🙏

జూలై 06 2021 :

One more thing.. I ate breakfast and lunch outside here yesterday. Night, I was getting ready to go for dinner. I was thinking as a punishment, shall I skip dinner or not....
As usual I had put a query to SIR with 90% probability in my favour. If the time then shows the last digit as zero, I will skip dinner, otherwise I will eat. What a blessing...!
Time showed 8.50pm. SIR is always watching me and correcting me. Thanks to SIR. I bow down and pray to SIR to continuously show HIS GRACE on us like this forever.

******సద్గురు దేవా శరణం శరణం *******